# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం | 3 ఏప్రిల్ 2025 | పేజీలు 8





రెసిడెన్షియల్ పర్మిషన్‌తో కమర్షియల్ కాంప్లెక్స్.. ఈ నిర్మాణం సెట్‌బ్యాకుల్లోనే షెడ్డు నిర్మాణం..

# నోటీసులు ఇచ్చినం..! టాస్క్ ఫోర్స్‌కి చెప్పినం..!

## కుత్బుల్లాపూర్ సర్కిల్-25 అసిస్టెంట్ సిటీ ప్లానర్ సురేందర్ రెడ్డి..

- సుచిత్ర రోడ్డులోని ఓ మార్వాడీ.. గతంలో ఇంటి పర్మిషన్‌తో కమర్షియల్ కాంప్లెక్స్..
- ప్రస్తుతం అదే భవన నిర్మాణానికి చెందిన.. సెట్‌బ్యాకుల్లో కమర్షియల్ షెట్టర్..
- ముందు అక్రమ కట్టడం. ఆతర్వాత సెట్‌బ్యాకులకు ఎసరు..
- జీహెచ్ఎంసి కమిషనర్ ఈ మధ్యనే పలువురు ఇంజనీర్‌లపై చర్యలు..
- అయినా తీరు మారని కుత్బుల్లాపూర్ టౌన్‌ప్లానింగ్ అధికారుల విధులు..
- సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్ అధికారుల ఉదాసీనతతో వ్యవహరిస్తూ సమాధానం..
- సెట్‌బ్యాకుల్లో సదరు కమర్షియల్ షెట్టర్ నిర్మాణం పూర్తిచేసి అద్దెకు సిద్ధం..
- గతనెల 14న అక్రమ కట్టడంపై ప్రారంభ దశలోనే సర్కిల్-25 ఉప కమిషనర్ దృష్టికి..
- అయినప్పటికీ పనులు నిలిపి వేయకుండా, సహకరించిన సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్..
- నిర్మాణం పూర్తి అయ్యాక..!నోటీసులు ఇచ్చాం,టాస్క్ ఫోర్స్‌కి చెప్పామని బదులు..

కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్ అధికారులు, అక్రమ కట్టడాలపై బహిరంగ దందాలకు పాల్పడుతున్నారని స్పష్టమవుతుంది.. సర్కిల్-25 విభాగానికి పెద్దగా ఉన్న డిప్యూటీ కమిషనర్ సైతం అక్రమ కట్టడాలను పట్టించుకోక పోవడంపై పలు అనుమానలు వ్యక్తం..! "తిలా పాపం తలాపిడికెడు" అన్న చందంగా వ్యవహరిస్తున్న కుత్బుల్లాపూర్ సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్ యంత్రాంగం..? ఈ మధ్యనే కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిల్‌లలో టౌన్ ప్లానింగ్ "న్యాక్" ఇంజనీర్ లను తొలగించిన జీహెచ్ఎంసి కమిషనర్..! అయినప్పటికీ అక్రమ నిర్మాణాల సహకారంలో ఏ మాత్రం వెనక్కి తగ్గని టౌన్‌ప్లానింగ్ అధికారులు..

కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఏప్రిల్ 2:




సెట్‌బ్యాకుల స్థలంలో కమర్షియల్ షెట్టర్..

-2లో




మార్చి 14న ఇలా.. (1) సెట్‌బ్యాకుల స్థలంలో..




మార్చి 15న ఇలా..(2) సెట్‌బ్యాకుల స్థలంలో..




ప్రస్తుతం ఇలా..(3) సెట్‌బ్యాకుల స్థలంలో..

# హెచ్‌సియు విద్యార్థుల అరెస్ట్‌లకి.. నిరసనగా సిపిఎం రాస్తారోకో..

## షాపూర్‌నగర్ రైతు బజార్ నుండి సాగర్ హెూటల్ వరకు నిరసన ర్యాలీ..




- రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్బంధఖాండకు వ్యతిరేకంగా సిపిఎం రాస్తారోకో..
- కుత్బుల్లాపూర్ సిపిఎం కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ..
- అత్యధికంగా ఆక్సిజన్ అందించే 400 ఎకార్లో పచ్చని చెట్లతో బయోడైవర్సిటీ..
- పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని సిపిఎం శ్రేణుల ఆవేదన..
- హైదరాబాద్ నగరాన్ని మరో "ఢిల్లీ" గా మార్చబోతున్నారని హెచ్చరించారు..

-4 లో

## అర్హతలేని డాక్టర్‌లతో ఆసుపత్రి నిర్వహణ..!

# రూ.5 లక్షలు జరిమాన..!




- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డీఎంహెచ్ఓ ఫైన్..
- వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి ఆధ్వర్యంలో సీజ్..
- మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలో "వెల్‌విషర్ ఆసుపత్రి"లో అనధికారిక చికిత్సలు..
- అర్హతలేని డాక్టర్లు, సిబ్బందితో ఆసుపత్రి నిర్వహణ..
- నిబంధనలు ఉల్లంఘించి వైద్య కార్యకలాపాలు..
- ఆసుపత్రి లైసెన్స్‌ను 60 రోజులపాటు తాత్కాలికంగా సస్పెండ్ చేశారు..

-3 లో

# నోటీసులు ఇచ్చినం..! టాస్క్ ఫోర్స్‌కి చెప్పినం..!



జీడిమెట్ల ఫాక్స్‌సాగర్ నాలాపై అక్రమ కట్టడం ప్రారంభంలో 2024 జూలై 19న తీసిన.. ఫైల్‌ఫోటో..




వార్తలు వచ్చినా పట్టించు కోకుండా ఇరిగేషన్, జీహెచ్ఎంసి సహకారంతో ప్రస్తుతం ఇలా అద్దెకు సిద్ధం..

**కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్‌లో నిబంధనలతో పనిలేదు.. అక్రమార్కుల పెర్ఫార్మెన్స్‌ను బట్టి, వెంటనే చర్యలు చేపట్టాలా..లేక కాలయాపన చేసి సహకరించాలో నిర్మాణదారులపై ఆధారపడి ఉంటుందని సర్వత్రా విమర్శలు వస్తున్నాయి.. సదరు అక్రమ నిర్మాణం గురించి దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు తీసుకోరు.. అధికారులు టిజి-బిపాస్ చట్ట ప్రకారం అనుమతులు జారీ చేసినప్పటికీ పర్యవేక్షణా లోపమో..? లేక ముడుపుల ప్రభావమో..? కానీ పనుల ప్రారంభంలోనే ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకోరు.. ఫాక్స్‌సాగర్ నాలా నడిబొడ్డున మరో మార్వాడీ అక్రమ నిర్మాణం విషయంలోనూ కోర్టు ఆర్డర్ సాకుతో, 125 ఏళ్ళ చారిత్రక నిర్మాణం ఫాక్స్‌సాగర్ నాలాపై కట్టడానికి రెవెన్యూ, మున్సిపల్, నీటిపారుదల శాఖల సౌజన్యంతో పూర్తిచేశారు.. అధికారులకు చెప్పుకోవడానికో సాకు ఉంటే చాలు..! ఇక అంతే సహకారానికి అవదులు ఉండవు.. ఈ వ్యవహారంలో స్థానిక సీనియర్ నేతకు భారీ మొత్తంలో "కప్పం" కట్టినట్లు సమాచారం..**


పెన్ పవర్
2 తెలంగాణ రౌండప్ TELANGANA ROUNDUP పెన్ పవర్ 15 శనివారం, మార్చి 2025
సెట్‌బ్యాకుల్లో...
అక్రమ షెడ్డు నిర్మాణం

కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 పరిధిలో పట్టణ ప్రణాళిక అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలను ప్రమాదంలో పెడుతుంది.. కమర్షియల్ పర్మిషన్‌లు ఇవ్వాల్సిన చోట, ఇంటి నిర్మాణానికి అనుమతులు జారీచేస్తూ.. వ్యాపార సముదాయాలు నిర్మిస్తుంటే మామూళ్ళ మత్తులో

## ఫాక్స్‌సాగర్ నాలపై అక్రమ నిర్మాణంపై చర్యలెప్పుడు..?

బరితెగించి సహకరిస్తున్నారు.. 125 ఏళ్ళ చారిత్రక నిర్మాణం ఫాక్స్‌సాగర్ నాలాపైనే ఓ మార్వాడికి చెందిన స్థలంలో బిల్డర్ శ్రీదర్ అక్రమ కట్టడాలు చేపడుతుంటే..! సీజ్ చేశామని, కోర్టు ఆర్డర్ ఉందని, జీహెచ్ఎంసి అధికారులు కుంటి సాకులు చెపుతూ..! అక్రమార్కులకు పరోక్షంగా సహకరిస్తున్నారు.. చర్యలకు వెళ్ళితే కోర్టు ఆర్డర్ అంటున్నారని, హైడ్రాకు నివేదిక పంపించామని జీహెచ్ఎంసి సర్కిల్-26 టౌన్‌ప్లానింగ్ ఏసిపి చెప్పడం విశేషం.. "నిప్పులేనిదే పొగరాదు..! అధికారుల అండ లేనిదే" నిర్మాణం పూర్తికాదు..! ఏదిఏమైతేనేమి అక్రమార్కులు అధికారులు "బోత్ ఆర్ సేఫ్"..!

- మొదటి పేజీ తరువాయి

కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్ అధికారుల సమాధానం హాస్యాస్పదంగా ఉంది.. సెట్‌బ్యాకుల్లో అక్రమ షెడ్డు నిర్మాణం చేపడుతున్నారని పనుల ప్రారంభ దశలోనే సర్కిల్-25 ఉప కమిషనర్, టౌన్‌ప్లానింగ్ అధికారుల సమాచారం చేరవేసి..! మరుసటిరోజు "పెన్ పవర్" దినపత్రికలో వార్తని ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా నేటికీ చర్యలు శూన్యం.. సెట్‌బ్యాకులు ఉన్న సంబంధిత భవనమే అక్రమ కమర్షియల్ నిర్మాణం కాగా.. ఇప్పుడు సెట్‌బ్యాకుల స్థలాల్లోనూ కమర్షియల్ షెట్టర్‌లకు టౌన్‌ప్లానింగ్ అండా దండలు లేకుండా సాధ్యమేనా..? సుచిత్రాకు వెళ్ళే ప్రధాన రహదారిపై గతంలో "స్టిల్ట్‌లో పార్కింగ్ 4 అంతస్తులకు రెసిడెన్షియల్ అనుమతులు పొందిన ఓ మార్వాడీ, ఏకంగా కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించి అక్రమంగా సెల్లార్ నిర్మాణం..! స్టిల్ట్‌లో పార్కింగ్ స్థలంలో కమర్షియల్ షెట్టర్‌లు నిర్మించిన అక్రమ నిర్మాణ దారుడు "డామినోస్"కి అద్దెకు ఇచ్చాడు.. అదే భవనం పైన మూడు అంతస్తులు హోటల్(లాడ్జ్)కి అద్దెకి ఇచ్చి కమర్షియల్ కార్యకలాపాలు చేపడుతుంటే..! కుత్బుల్లాపూర్ జీహెచ్ఎంసి సర్కిల్-25 టౌన్‌ప్లానింగ్ అధికారులు చోద్యం చూసి చర్యలకు దూరంగా ఉన్నారు.. ఇప్పుడు సెట్‌బ్యాకుల్లో కమర్షియల్ షెట్టర్‌లకు కూడా ఏ మేరకు భేరం కుదుర్చుకున్నారో కానీ..! దృష్టికి తీసుకెళ్ళినా నిర్మాణం పూర్తయ్యే వరకు కాలయాపన చేశారు.. సంబంధిత అక్రమ షెట్టర్‌పై ప్రశ్నిస్తే..! నోటీసులు ఇచ్చాం.. జీహెచ్ఎంసి టాస్క్ ఫోర్స్ కమిటీకి సమాచారం చేరవేశాం..! అంటూ సర్కిల్-25 అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసిపి) సురేందర్ రెడ్డి సమాధానం చెప్పడం గమనార్హం..




1899లో ఫాక్స్‌సాగర్ నాలాను మూసీనదిలో కలిపేందుకు నిర్మాణం.. నాటి శిలాపలకం..

- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో డిఎంహెచ్ఓ ఫైన్..
- వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి ఆధ్వర్యంలో సీజ్..
- మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలో "వెల్‌విషర్ ఆసుపత్రి"లో అనధికారిక చికిత్సలు..
- అర్హతలేని డాక్టర్‌లు, సిబ్బందితో ఆసుపత్రి నిర్వహణ..
- నిబంధనలు ఉల్లంఘించి వైద్య కార్యకలాపాలు..
- ఆసుపత్రి లైసెన్స్‌ను 60 రోజులపాటు తాత్కాలికంగా సస్పెండ్ చేశారు..




మేడ్చల్ జిల్లా చెంగిచెర్లలో ఆసుపత్రిని సీజ్ చేసి నోటీసులు జారీ..

# అర్హతలేని డాక్టర్‌లతో ఆసుపత్రి నిర్వహణ..!

# రూ.5 లక్షలు జరిమానా..!

## నిబంధనలు ఉల్లంఘించి వైద్య సేవలు..

చెంగిచెర్ల భవిష్య వెలవిషర్ ఆసుపత్రిని తనిఖీలలో వీస్తూపోయే చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గుర్తించారు.. హాస్పిటల్ నిర్వాహకులు అనేక నియమ, నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారించుకున్నారు.. సంబంధిత ఆసుపత్రి నిర్వాహకులు ఎలాంటి, అనధికారికంగా వైద్య పద్ధతులు కొనసాగించకుండా, ఆసుపత్రిలో ఉన్న అన్ని వైద్య పరికరాలు, డయగ్నోస్టిక్ ఉపకరణాలు జప్తు చేసినట్లు డిఎంహెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి ప్రకటనలో పేర్కొన్నారు..

ప్రజల ఆరోగ్య దృష్టిలో ఉంచుకొని ఇట్టి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. ఈ ఉల్లంఘనల ఆధారంగా, జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ గౌతమ్ ఆదేశాల మేరకు తక్షణ చర్యల్లో భాగంగా ఆసుపత్రి యాజమాన్యానికి రూ. 5 లక్షలు జరిమానా విధించినట్లు తెలిపారు.. దీంతోపాటు, హాస్పిటల్ రిజిస్ట్రేషన్‌ను 60 రోజులపాటు తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.. అదేవిధంగా ఆసుపత్రి నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేసందుకు పోలీసులకు ఆదేశాలు జారీ చేశారు..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 2:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గత ఏడాది కాలంగా..! అనధికారికంగా నిర్వహిస్తున్న ఆసుపత్రులపై, నియమ నిబంధనలు ఉల్లంఘించి నిర్వహించే ఫస్ట్ ఎయిడ్ క్లీనిక్‌లపై, విస్తృతంగా తనిఖీలు చేపట్టి సీజ్ చేయడం, జరిమానాలు విధించడం చూస్తున్నాం.. గతంలో విధుల్లో ఉన్న డిఎంహెచ్ఓ డాక్టర్ టి. రఘునాథ్ స్వామి బదిలీ అనంతరం.. కొత్తగా వచ్చిన మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిగా డాక్టర్ సి.ఉమాగౌరి బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి జిల్లా వ్యాప్తంగా నకిలీ ఆసుపత్రిలపై కొరడా ఝుళిపిస్తున్నారు.. ఈ నేపథ్యంలోనే, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్లలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిపై జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాలతో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.. సంబంధిత ఆసుపత్రిలో అంతా అర్హతలేని డాక్టర్‌లుగా గుర్తించి అధికారులు షాక్ తిన్నారు.. ఆసుపత్రి నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్నట్లు పత్రికా ప్రకటనలో డాక్టర్ సి.ఉమాగౌరి తెలిపారు..

## చెంగిచెర్ల "వెల్‌విషర్ ఆసుపత్రికి" రూ.5 లక్షలు జరిమానా..

అర్హత కలిగిన డాక్టర్లు లేకుండానే, వైద్య సేవలు అందించేందుకు ప్రచారం చేయడం..!ఆసుపత్రికి కూడా ఒక అర్హత కలిగిన మెడికల్ డైరెక్టర్ లేకపోవడమే గాక..!అవగాహన, అర్హత లేని సిబ్బందిని నియమించి డ్యూటీ డాక్టర్‌లుగా ఆసుపత్రిలో విధులు, అధిక శక్తి కలిగిన మాత్రలు ఇస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మేడ్చల్ జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ సి.ఉమాగౌరి తెలిపారు.. అనధికారికంగా వైద్య చికిత్సలు, లైసెన్స్ కలిగిన పారా మెడికల్ సిబ్బంది లేకపోవడం లాంటి అభియోగాలు ఉన్నాయని, నిబంధనలు ఉల్లంఘించి వైద్యం చేస్తున్నారని డిఎంహెచ్ఓ పేర్కొన్నారు.. వివరాల్లోకి వెళ్ళితే..

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా చెంగిచెర్లలోని భవిష్యా వెల్ విషర్ హాస్పిటల్‌పై, జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి ఆధ్వర్యంలో బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా.గీతా, అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డా. వినోద్‌తో పాటు రెవిన్యూశాఖ, పోలీసు అధికారుల సమక్షంలో బుధవారం ఆసుపత్రిలో దాడులు కొనసాగించారు..

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై విచారణ.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా కోర్టులు చూస్తూ ఉండాల్సిందేనా అని ప్రశ్న
- కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయన్న జస్టిస్ బీఆర్ గవాయ్
- ఫిరాయింపులపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని స్పీకర్ తరపు న్యాయవాది



**హైదరాబాద్ పెన్ పవర్:**బీఆర్ఎస్ నుంచి గెలిచి అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై నాలుగేళ్లు స్పీకర్ చర్యలు తీసుకోనప్పటికీ కోర్టులు చూస్తూ ఊరుకోవాలా అని ప్రశ్నించింది. కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని పేర్కొంటూ బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై గత వారం వాదనలు ముగిశాయి. తాజాగా, స్పీకర్ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. స్పీకర్‌కు రాజ్యాంగం కల్పించిన విశేషాధికారాలను కోర్టులు హరించలేవని రోహత్గీ అన్నారు. ఒకసారి ఆయన నిర్ణయం తీసుకున్నాకే న్యాయ సమీక్షకు అవకాశం ఉంటుందని తెలిపారు. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి ఒక కాలపరిమితి విధించాలని కోర్టు చెప్పడం భావ్యం కాదని అన్నారు. ఒకవేళ సూచనలు చేస్తే స్వీకరించాలా లేదా అనేది స్పీకర్ నిర్ణయమే అని తెలిపారు. ఒక రాజ్యాంగ వ్యవస్థపై మరో రాజ్యాంగ వ్యవస్థ పెత్తనం చేయలేదని కోర్టుకు తెలిపారు. జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ, సరైన సమయంలో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు చెప్పలేమా? ఆయనకు విజ్ఞప్తి చేయడం లేదా ఆదేశించడం చేయలేమా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన వారంలోనే బీఆర్ఎస్ నాయకులు పిటిషన్ దాఖలు చేశారని ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. కనీసం ఆలోచించే సమయం కూడా ఇవ్వలేదని అన్నారు. జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ, కోర్టులు రాజ్యాంగ పరిరక్షకులుగా వ్యవహరిస్తాయని, స్పీకర్ చర్యలు తీసుకోకపోయినా చూస్తూ ఉండాలా అని ప్రశ్నించారు. ఫిరాయింపులపై పిటిషనర్ల ఇష్టానుసారం స్పీకర్ వ్యవహరించలేరని ముకుల్ రోహత్గీ అన్నారు.

# హెచ్‌సియు విద్యార్థుల అరెస్ట్‌లకి.. నిరసనగా సిపిఎం రాస్తారోకో..

## షాపూర్‌నగర్ రైతు బజార్ నుండి సాగర్ హెూటల్ వరకు నిరసన ర్యాలీ..




- రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్బంధఖాండకు వ్యతిరేకంగా సిపిఎం రాస్తారోకో..
- కుత్బుల్లాపూర్ సిపిఎం కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ..
- అత్యధికంగా ఆక్సిజన్ అందించే 400 ఎకార్లో పచ్చని చెట్లతో బయోడైవర్సిటీ..
- పర్యావరణాన్ని ధ్వంసం చేస్తున్నారని సిపిఎం శ్రేణుల ఆవేదన..
- హైదరాబాద్ నగరాన్ని మరో "డిల్లీ" గా మార్చబోతున్నారని హెచ్చరించారు..




**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 2:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల రక్షణ కోసం పోరాడుతున్న ,హెచ్‌సియు విద్యార్థులను, సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులకు నిరసనగా కుత్బుల్లాపూర్ షాపూర్ నగర్‌లో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.. సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం షాపూర్ నగర్ రైతు బజార్ నుండి సాగర్ హెూటల్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్బంధఖాండకు వ్యతిరేకంగా రాస్తారోకో నిర్వహిస్తున్నట్టు సిపిఎం మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు ఈ దేవదానం అన్నారు.. కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ భూములకు రక్షణ కరువైందని అన్నారు.. విచ్చలవిడిగా భూములను ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు..

### కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టే యోచనతోనే..

తెలంగాణ ప్రభుత్వం చివరికి విద్యాసంస్థల భూములను కూడా వదలడం లేదని లక్ష్మణ్ ఆరోపించారు.. ఉత్తర భారత దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ ఒకటని అన్నారు.. అలాంటి యూనివర్సిటీ భూములను గత కొద్ది రోజులుగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు వేలం వేసి అమ్మే ఆలోచనలో ఉందని ఆరోపించారు.. యూనివర్సిటీ విద్యార్థులు ఆ భూములను కాపాడుకోవాలని, అక్కడున్న ప్రకృతిని రక్షించుకోవాలని పక్షులు,జంతువులకు రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో సామరస్యంగా నిరసన కార్యక్రమం తెలియజేస్తే..! ప్రభుత్వం పోలీస్ బలగాలతో విద్యార్థులను కిరాతకంగా ఈడ్చుకుంటూ, పోలీస్ వాహనాలలో ఎక్కించడం నియంతృత్వ పాలనకు నిదర్శనమని ఆరోపించారు..

### అరెస్ట్ చేసిన విద్యార్థులను విడుదల చేయాలి..

అరెస్టు చేసిన విద్యార్థులని వెంటనే విడుదల చేయాలని విద్యార్థులకు మద్దతుగా యూనివర్సిటీ భూముల రక్షణ కోసం, యూనివర్సిటీ వద్ద ధర్నాకు బయలుదేరిన సిపిఎం నాయకుల్ని రాష్ట్రవ్యాప్తంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్‌లలో పెట్టడం దుర్మార్గమని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఏమైందని ప్రశ్నించారు.. ప్రభుత్వ భూముల్ని పేదల సంక్షేమం కోసం కాకుండా కార్పొరేట్ శక్తుల లాభాల కోసం కేటాయించడంపై సిపిఎం ఖండిస్తుందని లక్ష్మణ్ అన్నారు.. యూనివర్సిటీల భూములు కొల్లగొట్టి రానున్న కాలంలో ప్రభుత్వ విద్యను ప్రశ్నార్ధకం చేయడమేనని అన్నారు.. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి, యూనివర్సిటీ భూముల వేలాన్ని ఆపాలని యూనివర్సిటీ భూముల రక్షణ కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులను, వారికి మద్దతు తెలుపుతున్న సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ఆపాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు, పసుల అంజయ్య, ఢీ కరుణాకర్ రావుల స్వాతి, పార్టీ నాయకులు మల్లారెడ్డి పాషా ఆంజనేయులు దుర్గా నాయక్ కే, శీను మధు యువజన సంఘం నాయకులు ఆది నాగరాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..

# బీసీలు దేశానికి వెన్నెముక.. రిజర్వేషన్లకోసం గట్టిగా కొట్లాడుదాం

**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయ శాంతి బీసీ రిజర్వేషన్లపై కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీలు దేశానికి వెన్నెముకలాంటి వారు.. బీసీలకు న్యాయం జరగకపోతే దేశానికి న్యాయం జరగనట్లే అవుతుందన్నారు విజయశాంతి. బీసీ రిజర్వేషన్లకోసం ఉడుం పట్టు పట్టాల్సిన అవసరం వచ్చిందన్నారు.

బీసీ రిజర్వేషన్లను రాహుల్ గాంధీ లేవనెత్తారు..అందుకు అనుగుణంగా తెలంగాణ అసెంబ్లీలో కూడా బీసీ రిజర్వేషన్లపై తీర్మానం చేశారు. బీసీలకు న్యాయం జరిగే వరకు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల వచ్చే వరకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే విజయశాంతి అన్నారు. బుధవారం (ఏప్రిల్2) ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర బీసీ పోరు గర్జన నిర్వహించారు. బీసి బిల్లుకు అన్ని పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేందుకు తెంలగాణ ప్రభుత్వంతో కలసి కొట్లాడేందుకు సిద్దంగా



ఉన్నామని డీఎంకే,ఎన్సీపీలు ప్రకటించాయి.

**తెలంగాణ, తమిళనాడు కలిసి కొట్లాడుతాం: కనిమొళి**

బీసీ రిజర్వేషన్లకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు డీఎంకే ఎంపీ కనిమొళి తెలిపారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్ధతు ఇస్తున్నామని, ఈ విషయంలో తెలంగాణకు ఎల్లవేళలా మద్ధతు ఉంటుందని అన్నారు. తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం సంతోషం.. కేంద్ర పదవుల్లో బీసీలకు ప్రాతినిధ్యం తక్కువగా ఉందని అన్నారు. అందుకోసం దేశవ్యాప్త కులగణన జరపి బీసీలకు వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**పార్లమెంటులో బీసీ బిల్లుకు మద్ధతు ఇస్తాం: సుప్రియా సూలే**

కులగణన చేసిన తొలి రాష్ట్రంగా దేశంలోనే తెలంగాణ చరిత్ర సృష్టించిందని ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అన్నారు. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కేంద్రం పార్లమెంటులో బిల్లును ఆమోదింపజేయాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ తెచ్చిన రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# వక్ఫ్ బిల్లుసవరణలు ఆమోదం పొందితే..5 కీలక మార్పులు




**హైదరాబాద్ పెన్ పవర్:**వక్ఫ్ సవరణ బిల్లు, 2024ను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు బుధవారం ( ఏప్రిల్ 2) లోక్ సభలో ప్రవేశపెట్టారు. ఈ వివాదాస్పద బిల్లు వక్ఫ్ చట్టానికి 40 సవరణలను ప్రతిపాదిస్తూ ఆగస్టు 2024లో లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ముఖ్యమైన మార్పులలో ముస్లిం మహిళలు ,ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులలో చేర్చడానికి సంబంధించిన నిబంధనలు, భారతదేశ వక్ఫ్ బోర్డుల నియంత్రణ ,పాలనలో భారీ సంస్కరణలు ఉన్నాయి. ఈ బిల్లును ఎనిమిది గంటల చర్చించాలని నిర్ణయించారు అయితే గడువు పొడిగించే అవకాశం ఉంది. బిల్లును ఆమోదింపజేయాలని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం.. బిల్లును పూర్తిస్థాయిలో వ్యతిరేకించాలని ప్రతిపక్షాలు గట్టి పట్టుదలతో ఉన్నాయి. వక్ఫ్ బిల్లు కొత్త ముసాయిదా చేసిన మొత్తం 25 సిఫార్సులను వక్ఫ్ (సవరణ) బిల్లు, 2025గా పిలుస్తారు. 2024లో ప్రవేశపెట్టిన బిల్లుతో పోలిస్తే కొత్త బిల్లులో 5 కీలక మార్పులు ఇక్కడ ఉన్నాయి.

వినియోగదారు ద్వారా వక్ఫ్ప్రస్తుత వక్ఫ్ చట్టం 1995 వినియోగదారుని ద్వారా వక్ఫ్" అనే భావనను గుర్తిస్తుంది. అంటే, వక్ఫ్ ఆస్తులుగా ఉపయోగించబ డుతున్న ఆస్తులు వినియోగదారుడు లేకపోయినా వక్ఫ్‌గానే ఉంటాయి. అధికారిక పత్రాలు లేకుండా కూడా మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం దీర్ఘకాలిక ఉపయోగం ఆధారంగా వక్ఫ్‌గా పరిగణించబడే ఆస్తులను ఈ నిబంధన సూచిస్తుంది. అనేక మసీదులు ,స్మశానవాటికలు ఈ వర్గంలోకి వస్తాయి.

**కలెక్టర్ పాత్ర**

2024 బిల్లు వెర్షన్ ప్రకారం.. వక్ఫ్ ఆస్తుల సర్వేకు కలెక్టర్ (జిల్లా మేజిస్ట్రేట్)బాధ్యం ప్రతిపాదించింది. అయితే JPC సిఫార్సుల తర్వాత కలెక్టర్ హోదా కంటే పైబడిన ప్రభుత్వ అధికారి వక్ఫ్‌గా క్లెయిమ్ చేయబడిన ప్రభుత్వ ఆస్తులను దర్యాప్తు చేస్తారని, అనవసరమైన వాదనలను నివారిస్తుందని సవరించిన బిల్లు ప్రతిపాదిస్తుంది.

**ముస్లిం మతాన్ని ఆచరించడం**

బిల్లు మునుపటి వెర్షన్‌లో కనీసం ఐదేళ్లు ముస్లింగా ఉన్న ఏ ముస్లిం అయినా వక్ఫ్‌కు ఆస్తిని విరాళంగా ఇవ్వవచ్చు. ఇప్పుడు సవరించిన సంస్కరణలో, ఏ వ్యక్తి అయినా కనీసం ఐదేళ్లు ఇస్లాంను ఆచరించారు.. స్థిర చర ఆస్తిని కలిగి ఉన్నానని, అటువంటి ఆస్తిపై యాజమాన్యం కలిగి ఉన్నాడని,అటువంటి ఆస్తిని విరాళం ఇవ్వడంలో ఎటువంటి కుట్ర లేదని చూపించి విరాళం ఇవ్వాలి.

**విచారణకు దరఖాస్తు**

మునుపటి సంస్కరణలో వక్ఫ్ (సవరణ) చట్టం 2025 ప్రారంభమైనప్పటి నుండి ఆరు నెలల వ్యవధి ముగిసిన తర్వాత ఏదైనా వక్ఫ్ తరపున ఏదైనా హక్కును అమలు చేయడానికి ఎటువంటి దావా, అప్పీల్ లేదా ఇతర చట్టపరమైన చర్యలను ఏ కోర్టు కూడా ప్రారంభించకూడదు, విచారించకూడదు.

**వక్ఫ్-అలాల్-ఔలాద్ సృష్టి**

బిల్లు మునుపటి సంస్కరణలో వక్ఫ్-అలాల్-అవులాద్ సృష్టి వకీఫ్ మహిళలు సహా వారసుల వారసత్వ హక్కులను తిరస్కరించకూడదు. వక్ఫ్-అలాల్-అవులాద్ అనేది ఇస్లామిక్ దానం ఒక నిర్దిష్ట రూపం. ఇక్కడ ఆస్తి నుండి వచ్చే ఆదాయం దాతల వారసులకు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకుంది. వక్ఫ్ అంటే లబ్దిదారుడి కోసం వక్ఫ్‌ను సృష్టించే వ్యక్తి అని అర్థం. కొత్త వెర్షన్‌లో వక్ఫ్-అలాల్-అవులాద్‌ను సృష్టించడం వలన మహిళా వారసులు సహా వారసుల వారసత్వ హక్కులు, వకీఫ్ లేదా చట్టబద్ధమైన వాదనలు ఉన్న వ్యక్తుల ఇతర హక్కులను తిరస్కరించకూడదు.

ఈ చట్టం ప్రారంభానికి ముందు లేదా తరువాత వక్ఫ్ ఆస్తిగా గుర్తించబడిన లేదా ప్రకటించబడిన ఏదైనా ప్రభుత్వ ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదు

ఈ చట్టం ప్రారంభానికి ముందు లేదా తరువాత వక్ఫ్ ఆస్తిగా గుర్తించబడిన లేదా ప్రకటించిన ఏదైనా ప్రభుత్వ ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదు.

అటువంటి ఆస్తి ఏదైనా ప్రభుత్వ ఆస్తి కాదా అనే ప్రశ్న తలెత్తితే..దానిని కలెక్టర్ అధికార పరిధికి వెళ్తుంది. కలెక్టర్ విచారణ చేసి అటువంటి ఆస్తి ప్రభుత్వ ఆస్తి కాదా అని నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తారు. కలెక్టర్ తన నివేదికను సమర్పించే వరకు అటువంటి ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదు.

కలెక్టర్ ఆస్తిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించినట్లయితే అతను రెవెన్యూ రికార్డులలో అవసరమైన దిద్దుబాట్లు చేసి ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ నివేదిక అందిన తర్వాత రికార్డులలో తగిన దిద్దుబాట్లు చేయమని బోర్డును నిర్దేశిస్తుంది

**ఈ బిల్లు చట్టం అయితే..**

ఈ చట్టం ప్రారంభానికి ముందు లేదా తరువాత వక్ఫ్ ఆస్తిగా గుర్తించబడిన లేదా ప్రకటించబడిన ఏదైనా ప్రభుత్వ ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదు

ఈ చట్టం ప్రారంభానికి ముందు లేదా తరువాత వక్ఫ్ ఆస్తిగా గుర్తించబడిన లేదా ప్రకటించిన ఏదైనా ప్రభుత్వ ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదు.

అటువంటి ఆస్తి ఏదైనా ప్రభుత్వ ఆస్తి కాదా అనే ప్రశ్న తలెత్తితే..దానిని కలెక్టర్ అధికార పరిధికి వెళ్తుంది. కలెక్టర్ విచారణ చేసి అటువంటి ఆస్తి ప్రభుత్వ ఆస్తి కాదా అని నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వానికి తన నివేదికను సమర్పిస్తారు. కలెక్టర్ తన నివేదికను సమర్పించే వరకు అటువంటి ఆస్తిని వక్ఫ్ ఆస్తిగా పరిగణించరాదు.

కలెక్టర్ ఆస్తిని ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారించినట్లయితే అతను రెవెన్యూ రికార్డులలో అవసరమైన దిద్దుబాట్లు చేసి ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ నివేదిక అందిన తర్వాత రికార్డులలో తగిన దిద్దుబాట్లు చేయమని బోర్డును నిర్దేశిస్తుంది

# బియ్యం కయ్యం!.. క్రెడిట్ వేటలో కమలం పార్టీ..మోదీ ఫొటో పెట్టాలని కిరికిరి




**హైదరాబాద్ పెన్ పవర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి రాష్ట్ర వ్యాప్తంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. పేదల కోసం ఆలోచించే ఈ పథకం తెచ్చామని కాంగ్రెస్ అంటుంటే.. ఈ పథకం ఖర్చులో మెజార్టీ వాటా కేంద్రానిదే అనే వాదనను బీజేపీ నాయకులు తెరపైకి తెచ్చారు. అంతటితో ఆగక రేషన్ షాపులకు వెళ్లి ఏకంగా మోదీ ఫొటోలను అతికిస్తున్నారు. సోషల్ మీడియాలో మోదీ ఫొటోలతో కూడిన పోస్టర్లను షేర్ చేస్తున్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో బీజేపీ కార్పొరేటర్లు రేషన్ షాపులకు వెళ్లి మరీ మోదీ పోస్టర్లు అతికిస్తున్నారు.

ఇదే అంశంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ ఆరు కిలోల బియ్యాన్ని ఉచితంగా ఇస్తోందని ఇందులో కిలో రూ. 40 సెంట్రల్ గవర్నమెంట్ చెల్లిస్తోందని, రాష్ట్రం వాటా రూ. 10 మాత్రమేనని చెబుతున్నారు. అలాంటప్పుడు ప్రతి రేషన్ షాపులో మోదీ ఫొటో తప్పక ఉండాల్సిందేనని అంటున్నారు. బండి సంజయ్ చెప్పే మాటలే నిజమైతే దేశంలోని అన్ని రాష్ట్రాల్లో సన్నబియ్యం పంపిణీ చేయాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న వడ్ల పండించే రైతులకు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి, ఏడాదికి సరిపడా ధాన్యం సమకూర్చి బియ్యం పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోంది. వాస్తవానికి ఎన్టీఆర్ కన్నా ముందు కోట్ల విజయభాస్కర్ రెడ్డి 1.90 పైసలకే కిలో బియ్యం పంపిణీ చేశారని, తర్వాత ఎన్టీఆర్ రూ. 2 కి కిలో బియ్యం ప్రాచుర్యంలోకి తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి సన్నబియ్యం పంపిణీ ప్రారంభం సందర్భంగా చెప్పారు. వానాకాలంలో కొనుగోలు చేసిన సన్నవడ్లను సీఎంఆర్ కింద మిల్లులకు ఇచ్చిన ప్రభుత్వం.. అందులో దాదా

## రేవంత్ పట్టుదల వల్లే కులగణన సక్సెస్.. అన్ని రాష్ట్రాలు కలిసి వస్తేనే మోదీ జంకుతాడు: పీసీసీ చీఫ్ మహేష్ కుమార్



**హైదరాబాద్ పెన్ పవర్:** రేవంత్ పట్టుదల వల్లే కులగణన సక్సెస్ అయ్యిందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న బీసీ పోరు గర్జన మహా ధర్నాలో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేసి రాహుల్ గాంధీ కల నెరవేర్చామని ఈ సందర్భంగా అన్నారు. సామాజిక న్యాయానికి రేవంత్ ప్రాధాన్యం ఇస్తున్నారని, అందుకే బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో తీర్మానం చేయించారని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. గత10 ఏండ్లు కేసీఆర్ బీసీలను పట్టించుకోలేదని, బీసీ రిజర్వేషన్ల గురించి ఆలోచించలేదని విమర్శించారు. దేశం అంతా తెలంగాణ వైపు చూస్తోందని, ముఖ్యమంత్రి వైపు చూస్తున్నట్లు చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు ఎన్నో రాష్ట్రాలు మద్ధతు ఇస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాలలో అమలు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. అందుకోసం అన్ని రాష్ట్రాలలో కులగణన జరపాలని అన్నారు. కేంద్రం కులగణన చేసి, బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో దేశం అంతా కదిలితేనే ప్రధాని మోదీ భయపడతారని అన్నారు. బీసీ రిజర్వేషన్లు 9వ షెడ్యూల్ లో పెట్టాలని డిమాండ్ చేశారు.

## చెట్లు పెరిగితే అడవి ఐతదా?.. హెచ్‌సీయూ ఇష్యూపై మంత్రి జూపల్లి



**హైదరాబాద్ పెన్ పవర్:** హెచ్‌సీయూలో ఒక్క ఇంచు భూమి కూడా ప్రభుత్వం తీసుకోలేదని.. 400 ఎకరాల భూమి వెనక పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు విద్యార్థులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్?అయ్యారు. గాంధీ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ 'ఒక ప్రైవేట్ కంపెనీకి భూమి దక్కకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడింది. దానికి 400 ఎకరాలు వెళ్తే బీజేపీ, బీఆర్ఎస్ నాయకులకు ఇబ్బంది అనిపించలేదు. చెట్లు పెరిగితే అడవి అయిపోతుందా? 20 ఏండ్ల నుంచి పడావుగా ఉన్న భూమిలో చెట్లు పెరుగుతాయి కదా. హెచ్?సీయూలో పులులు, జింకలను ఇబ్బంది పెడుతున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు తపన పడుతున్నారు. భూమి తీసుకున్నందుకు భూమిని యూనివర్సిటీకి ఇచ్చారు' అని తెలిపారు.

# అమీన్ పూర్ ఘటనలో మరో ట్విస్ట్.. లవర్ కోసం ముగ్గురు పిల్లలను గొంతు నులిమి చంపింది



**హైదరాబాద్ పెన్ పవర్:** అమీన్ పూర్ లో కన్నతల్లి ముగ్గురు పిల్లలను చంపిన కేసులో రోజుకో ట్విస్ట్ వెలుగులోకి వస్తుంది. కన్నతల్లి రజిత పెరుగన్నంలో విషం కలపడం వల్లే ముగ్గురు పిల్లలు చనిపోయారని అనుకున్నారు అంతా. కానీ పోలీసులు విచారణలో నమ్మలేని నిజాలు బయటపడ్డాయి. తన భర్త వయసు తనకన్నా చాలా ఎక్కువ అని..అలాగే వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నారని రజిత తన ముగ్గురు పిల్లలను ఊపిరాడకుండా చేసి చంపిందని పోలీసులు తేల్చారు. సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరాల ప్రకారం..రజిత అలియాస్ లావణ్యకు ఇంటర్మీడియట్ సెకండియర్ చదువుతున్న సమయం (2013)లో తనకన్నా వయస్సులో 20 సంవత్సరాలు పెద్ద వాడైన అవురిచింతల చెన్నయ్యతో వివాహం జరిగింది. వీరికి ముగ్గురు సాయి కృష్ణ(12 ,) మధుప్రియ(10 ), గౌతమ్( 8) పిల్లలు ఉన్నారు. వీరి స్వస్థలం మెధక్ పల్లి గ్రామం, తలకొండపల్లి మండల్, రంగారెడ్డి జిల్లా. గత 3-సంవత్సరాల క్రితం అమీన్ పూర్ గ్రామం, బీరంగూఢ, రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్నారు. చెన్నయ్య వాటర్ ట్యాంకర్ డ్రైవర్ గా, రజిత ఏ లావణ్య ప్రైవేట్ స్కూల్ టీచర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.

ఆరు నెలల క్రితం రజిత అలియాస్ లావణ్య 10వ తరగతి క్లాస్మేట్స్ అందరూ కలిసి గెట్ టూ గెదర్ పార్టీ జరుపుకుందామని ప్లాన్ చేసుకుంటున్న సమయంలో తన 10వ తరగతి క్లాస్ మేట్ అయిన శివతో స్నేహం ఏర్పడింది. ఈ స్నేహం కాస్త రోజు చాటింగ్, కాల్స్, వీడియో కాల్స్ వరకు వెళ్లింది. చాలా సార్లు శారీరకంగా కూడా కలిశారు. రజిత అలియాస్ లావణ్యకు చెన్నయ్యకు ఎక్కువ ఏజ్ గ్యాప్ ఉండడం వల్ల మొదటి నుంచే రజితకు చెన్నయ్య అంటే ఇష్టం ఉండేధి కాదు. తరచూ గొడవలు పడేవారు. శివ కలిసినప్పటి నుండి రజిత జీవితం ఆనందంగా ఉందని.. శివకు పెళ్లి కాకపోవడంతో ఎలాగైనా అతన్ని పెళ్లి చేసుకుని జీవితాంతం సుఖంగా ఉండాలని అనుకుంది. తనను పెళ్లి చేసుకోవాలని శివను ఆడిగింది. అయితే రజితకు పెళ్లి కాకపోయి ఉంటే, పిల్లలు లేకుండా ఒంటరీగా తనతో వస్తా అంటే ఖచ్చితంతా పెళ్లి చేసుకుంటా అని చెప్పాడు. దీంతో ఎలాగైనా శివను పెళ్లి చేసుకోవాలంటే పిల్లల అడ్డు తొలగించుకోవాల్సిందే అని నిర్ణయించుకున్న రజిత మార్చి 27, 2025 సాయంత్రం 6: గంటలకు పిల్లలను చంపేస్తాను అని శివకు చెప్పగా ఆ పనిని త్వరగా పూర్తి చేయమని చెప్పాడు. దీంతో అదే రోజు రాత్రి తన భర్త భోజనం చేసి రాత్రి 10 గంటలకు ట్యాంకర్ తీసుకొని చందానగర్ వెళ్ళగా అదే మంచి సమయం అని భావించిన రజిత మొదటగా పెద్ద కొడుకు సాయికృష్ణ ను, కూతురు మధుప్రియ ఆ తర్వాత చిన్న కొడుకుని గౌతమ్ ను ఇలా ముగ్గురిని ఒకరి తరువాత ఒకరిని ముక్కు, మూతిపై టవల్ వేసి, చేతితో గట్టిగా అధిమి పట్టుకొని, ఊపిరాడకుండా చేసి చంపివేసింది. ఏ-1 రజిత అలియాస్ లావణ్య, ఏ-2 సూరు శివ కుమార్ నిందితులిద్దరిని అదుపులోకి తీసుకున్నామని రిమాండుకు తరలిస్తామని తెలిపారు.


# ఎల్ఆర్ఎస్ గడువు మరోసారి పెంపు..ఎప్పటి వరకు అంటే.?



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ ప్రభుత్వం మరోసారి ఎల్ఆర్ఎస్ గడువు పెంచింది. ఏప్రిల్ 30 వరకు ఎల్ఆర్ఎస్ గడువు పెంచుతున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 31 వరకు ప్రభుత్వం ఇచ్చిన గడువు ముగియడంతో మరోసారి ఎల్ఆర్ఎస్ గడువును పెంచింది ప్రభుత్వం. ఎల్ఆర్ఎస్ ఫీజు 25 శాతం డిస్కౌంట్ తో చెల్లించేందుకు ఏప్రిల్ 30 వరకు గడవు ఇచ్చింది. 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి, స్థలాలను రెగ్యులరైజేషన్‌చేసు కునేందుకు చేపట్టిన స్పెషల్?డ్రైవ్ కు ఆశించిన స్థాయిలో రెస్పాన్స్ రాలేదు. రుసుము చెల్లించాలనుకుంటున్న వారికి టెక్నికల్ సమస్యలు ఎదురవుతున్నాయి. అప్లికేషన్? చేసినప్పటి వివరాలకు ఆన్?లైన్?లో జనరేట్?అయిన వివరాలకు పొంతన ఉండటం లేదు. సరిచేసుకుందామంటే సర్వర్ బిజీ అని వస్తోంది. ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన హెల్ప్?డెస్క్?లు యాక్టివ్?గా లేకపోవడం కూడా శాపంగా మారింది. 2020కి ముందు అప్లికేషన్ పెట్టుకున్న వారి వివరాలేవీ ఆన్?లైన్ లో కనిపించకపోవడంతో గందరగోళం నెలకొంది. ఎల్ఆర్ఎస్?కు దరఖాస్తు చేసుకున్న వారిలో కొంతమంది తమ ప్లాట్లను వేరే వారికి అమ్మేశారు. ఆ వివరాలు ఇప్పుడు మున్సిపాలిటీలో లేవు. రెగ్యులైజేషన్?కోసం రమ్మని దరఖాస్తుదారులకు ఫోన్?చేస్తే వారు తమకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో ప్లాట్ల రెగ్యులైజేషన్? మరీ నెమ్మదిగా ఉంది. ఈ క్రమంలోనే ఎల్ఆర్ఎస్ గడువు పెంచినట్లు తెలుస్తోంది.

# సల్మాన్ ఖాన్‌కు ఐదేళ్ల శిక్ష పడితే వందల నెమళ్లను చంపిన రేవంత్ రెడ్డికి ఎన్నేళ్లు పడాలి?: దాసోజు శ్రవణ్

- ఒక జింకను చంపిన సల్మాన్ ఖాన్‌కు శిక్ష పడిందని గుర్తు చేసిన దాసోజు శ్రవణ్
- హెచ్‌సీయూ భూములను రేవంత్ రెడ్డి ధ్వంసం చేస్తున్నారని విమర్శ
- రేవంత్ రెడ్డి మానవత్వం లేకుండా మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని మండిపాటు




హైదరాబాద్ పెన్ పవర్:ఒక జింకను చంపిన నటుడు సల్మాన్ ఖాన్‌కు ఐదేళ్ల శిక్ష పడితే, వందల నెమళ్లు, జింకలను చంపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్నేళ్లు శిక్ష పడాలని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ప్రశ్నించారు. బీఆర్ఎస్వీ, హెచ్‌సీయూ విద్యార్థులతో కలిసి ఆయన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశారు. కంచ గచ్చిబౌలిలోని భూములను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మాట్లాడుతూ, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు కోసమే హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్వంసం చేస్తున్నారని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు కేంద్ర మంత్రిని కలిసినట్లు ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, మానవత్వం లేకుండా మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాలను విధ్వంసం చేస్తున్నారని, రియల్ ఎస్టేట్ ప్రాజెక్టు కోసం యూనివర్సిటీని ధ్వంసం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. భూములను కాపాడుతామని కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టులో హెచ్‌సీయూ భూములు గెలవగానే వాటిని తాకట్టు పెట్టి రూ. 20 వేల కోట్లు అప్పు తెచ్చారని ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా నీచంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# షాక్ : ర్యాపిడో, ఉబర్ బైక్ ట్యాక్సీలను నిషేధించిన హైకోర్టు.. డెడ్‌లైన్ ఫిక్స్..




హైదరాబాద్ పెన్ పవర్:చాలా కాలంగా కర్ణాటకలో బైక్ టాక్సీల విషయంలో పెద్ద వివాదం కొనసాగుతోంది. ఒకపక్క ప్రభుత్వం మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఆర్టీసీలో అనుమతించటంతో ఆటోవాలాలు గిరాకీలు లేక బైక్ టాక్సీ సేవలను అందిస్తున్న వ్యక్తులపై దాడులు కూడా చేసిన ఘటనలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలోనే ఆటోవాలలకు అనుకూలంగా పెద్ద వార్త ఒకటి వచ్చింది. తాజాగా కర్ణాటక హైకోర్టు బైక్ టాక్సీ సేవలను నిలిపివేయాలని సంచలన తీర్పును ఇచ్చింది. కర్ణాటకలో రానున్న 6 వారాల్లో వీటిని నిలిపివేయాలని, ప్రభుత్వం నుంచి సరైన నిబంధనలు లేకుండా ఈ సేవలను కొనసాగించొద్దని వెల్లడించింది. కర్ణాటక ప్రభుత్వానికి బైక్ టాక్సీ సేవలను మోటార్ వాహనాల చట్టం 1988 కింద చేర్చటానికి మూడు వారాల గడువును అందిస్తున్నట్లు కోర్టు వెల్లడించింది. వాస్తవానికి తెల్ల నంబర్ ప్లేట్లు కలిగిన టూవీలర్స్ వాణిజ్యపరంగా వినియోగానికి అనుమతి లేదు కాబట్టి.. బైక్ టాక్సీలు చట్టవిరుద్ధమని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం అగ్రిగేటర్ల సేవలను వ్యతిరేకించింది. అందువల్ల దీనికి సరైన చట్టబద్ధత అవసరమని కోర్టు అభిప్రాయపడింది. టూవీలర్లకు రవాణా వాహనాలుగా గుర్తించటం లేదా వాటికి కాంట్రాక్ట్ క్యారియర్ పర్మిషన్లు ఇచ్చేలా తాము రవాణా శాఖను ఆదేశించలేమని, దీనికి సరైన చట్టం అవసరమని జస్టిస్ బీఎం శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ క్రమంలో కోర్టు తన తాజా ఆదేశాలకు పాటించి, కార్యకలాపాలను నిలిపివేయాలని పిటిషనర్లను ఆదేశించింది. ట్రాఫిక్, భద్రతపై బైక్ టాక్సీల ప్రభావాన్ని అంచనా వేసిన 2019 నిపుణుల కమిటీ నివేదికను ఈ క్రమంలో కోర్టు ఉదహరించింది. ఈ సేవలను తిరిగి ప్రారంభించడానికి అనుమతించే ముందు నియంత్రణ స్పష్టత అవసరమని కోర్టు చెప్పింది. తాజా చర్యలు కర్ణాటకలోని అనేక నగరాల్లో పనిచేస్తున్న ఓలా, ర్యాపిడో, ఉబెర్, నమ్మయాత్రి సహా అనేక బైక్ టాక్సీ అగ్రిగేటర్లకు పెద్ద షాక్ ఇచ్చింది. దీంతో బెంగళూరు, మైసూరు, మంగళూరు వంటి ప్రధాన నగరాల్లోని ప్రజలు రానున్న కాలంలో ఇబ్బందులను ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలుస్తోంది.

## గచ్చిబౌలి భూముల్లో రేపటి (ఏప్రిల్ 3) వరకు పనులు ఆపండి: హైకోర్టు ఆదేశం




హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలో తీవ్ర వివాదస్పదంగా మారిన కంచె గచ్చిబౌలి భూముల వివాదంపై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. రేపటి (2025, ఏప్రిల్ 3) వరకు గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వం చేపట్టిన పనులను ఆపేయాలని ఆదేశించింది. అనంతరం ఈ పిటిషన్‌? తదుపరి విచారణను బుధవారానికి (ఏప్రిల్ 3) వాయిదా వేసింది. కాగా, కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలకు సంబంధించి వివాదం నడుస్తోన్న విషయం తెలిసిందే. ఈ భూమి మాదే అని ప్రభుత్వం.. కాదు మాదే అని యూనివర్శిటీ విద్యార్థులు అంటున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ భూములను ప్రభుత్వం చదును చేయిస్తోంది. దీంతో వర్శిటీ విద్యార్థులు, ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగాయి. ఈ క్రమంలో కంచె భూముల వివాదంపై వాటా ఫౌండేషన్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది. గచ్చిబౌలి భూముల్లోని అటవీ సంపద ధ్వంసం కాకుండా చూసి.. పర్యావరణాన్ని కాపాడాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌?ను బుధవారం (ఏప్రిల్ 2) విచారించిన హైకోర్టు.. ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. రేపటి (ఏప్రిల్ 3) వరకు కంచె గచ్చిబౌలి భూముల్లో ఎలాంటి చెట్లు నరకడం కానీ, ఎలాంటి పనులు గానీ చేయొద్దంటూ ఆదేశించింది. అనంతరం ఈ పిటిషన్‌? తదుపరి విచారణను బుధవారానికి (ఏప్రిల్ 3) వాయిదా వేసింది. దీంతో కోర్టు నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

## రిజర్వేషన్లు కావాలంటే జనాభా తేలాలి: రేవంత్ రెడ్డి

### జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా

**బీసీల గొంతును వినిపించడానికే కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడి**

**దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది కాంగ్రెస్ నిర్ణయమన్న ముఖ్యమంత్రి**



హైదరాబాద్ పెన్ పవర్:స్థానిక సంస్థలు, చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేయాలంటే జనాభా లెక్కలు తేలాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ సంఘాల ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీల గొంతు వినిపించడానికే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జనాభా ఎంత ఉందో తెలియకుండా రిజర్వేషన్లు ఇవ్వడానికి వీలులేదని కోర్టులు స్పష్టం చేశాయని ఆయన గుర్తు చేశారు.జనగణనతో పాటు కులగణనను కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందని ఆయన పేర్కొన్నారు. దామాషా ప్రకారం నిధులు, నియామకాలు చేపట్టాలనేది తమ పార్టీ విధానమని ఆయన స్పష్టం చేశారు. బీసీలను బలపర్చాలనే ఆలోచన కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి లేదని ఆయన విమర్శించారు. దేశంలో జనగణనతో పాటు కులగణన చేపట్టాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారని ఆయన గుర్తు చేశారు.

# 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే

- కాంగ్రెస్ చేతగానితనాన్ని కేంద్రంపై రుద్ది తప్పించుకోవాలనుకుంటున్నారు
- 42 శాతం బీసీ రిజర్వేషన్లలో 10 శాతం ముస్లింలే లబ్ధి పొందుతారు
- బీసీలుసహా తెలంగాణ సమాజమంతా కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పడం ఖాయం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**హైదరాబాద్ పెన్ పవర్:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ప్రకారం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం సొంతంగా డెడికేషన్ కమిషన్ వేసుకుని చట్ట ప్రకారం బీసీ రిజర్వేషన్లను అమలు చేసుకునే అధికారం ఉంది అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చింది. ఆనాడు నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఒప్పుకుంటేనే అమలు చేస్తామని చెప్పలేదు కదా? ఆ హామీ ఇచ్చేటప్పుడు మోదీ ప్రభుత్వాన్ని సంప్రదించలేదు కదా? మరి ఇప్పుడెందుకు మోదీ ప్రభుత్వంపై నెట్టి తప్పించుకోవాలని చూస్తున్నారని ప్రశ్నించారు. రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకొని షో చేయడం కాదు... ఆ రాజ్యాంగంలో ఏముందో అర్థం చేసుకొని అమలు చేయాలనే ఇంగిత జ్ఞానం కాంగ్రెస్ నేతలకు లేదు.నిజానికి రాష్ట్రంలో కాంగ్రెస్ కు స్పష్టమైన మెజారిటీ ఉంది. బీఆర్ఎస్ సపోర్ట్ కూడా ఉంది. అట్లాంటప్పుడు రాష్ట్రంలో అమలు చేసుకునే అధికారం ఉంది కదా? బీజేపీపై నెపం ఎందుకు నెడుతున్నారు? ఇది ముమ్మాటికీ పలాయనవాదమేనాన్నారు.మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ ముమ్మాటికీ వ్యతిరేకం. తెలంగాణలో 56 శాతానికిపైగా ఉన్న బీసీ జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే 46 శాతానికి తగ్గించింది. దీంతోపాటు 80 శాతానికిపైగా ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి బీసీల పొట్ట కొడుతున్నారు. ఇప్పటికే కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ రూపొందించిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లులో 10 శాతం మంది ముస్లింలే ఉన్నారు. అంటే ఈ బిల్లువల్ల ముస్లింలు అదనంగా 10 శాతం రిజర్వేషన్ల లబ్ధి పొందితే, బీసీలకు అదనంగా దక్కేది 5 శాతం మాత్రమే. ఈ లెక్కన బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేసినట్లా? అన్యాయం చేసినట్లా? మనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరును చూస్తుంటే ముస్లింల కోసమే బీసీ రిజర్వేషన్లు తెచ్చినట్లు స్పష్టమవుతోంది. మరి బీసీలకు ఇంతటి ఘోరమైన అన్యాయం జరుగుతుంటే బీసీ సంఘాల నాయకులు ఎందుకు మాట్లాడటం లేదు? పైగా కాంగ్రెస్ ను సంకనేసుకుని ఢిల్లీకిపోయి ధర్నాల పేరుతో డ్రామాలాడటం ఎంతవరకు కరెక్ట్? కాంగ్రెస్ తీరును, బీసీ సంఘాల తీరును బలహీనవర్గాల ప్రజలతోపాటు తెలంగాణ సమాజమంతా గమనిస్తోంది. సమయం వచ్చినప్పుడు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని గుర్తుంచుకుని ఇకనైనా బీసీ రిజర్వేషన్ల అమలుపై చిత్తశుద్ధితో క్రుషి చేయాలని కోరుతున్నానన్నారు.

# వక్ఫ్ బిల్లుపై సుదీర్ఘ చర్చ

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. కేంద్ర అల్పసంఖ్యక వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు లోక్‌సభలో వక్ఫ్ సవరణ బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టగా, సభలో సుదీర్ఘ చర్చ జరిగింది. ఓ కీలక విషయాన్ని బిల్లులో పొందుపరిచారు. వక్ఫ్ బోర్డు పరిధిలో ఉన్న ఏదైనా ప్రభుత్వ ఆస్తిని, గతంలోగానీ, యాక్ట్ వచ్చిన తరువాత గానీ గుర్తిస్తే దానిని ఇక వక్ఫ్ భూమిగా పరిగణించరని బిల్లులో పేర్కొన్నారు. ఏదైనా అలాంటి భూమి విషయంలో సందేహాలు తలెత్తినా, ఫిర్యాదులు వచ్చినా జిల్లా కలెక్టర్ దానిపై విచారణ చేపట్టి తుది నిర్ణయం తీసుకోవాలని బిల్లులో స్పష్టం చేశారు. కలెక్టర్ అలాంటి ప్రాపర్టీ గుర్తిస్తే అది ప్రభుత్వ ఆస్తి అని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ ఎక్కడైనా అలాంటి ప్రాపర్టీని గుర్తిస్తే, కలెక్టర్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించేవరకు ఆ భూములను వక్ఫ్ ప్రాపర్టీగా పరిగణించకూడదు.కలెక్టర్ కనుక ఆ భూములను ప్రభుత్వ ఆస్తిగా నిర్ధారిస్తే, రెవెన్యూ రికార్డులలో దానిపై మార్పులు చేర్పులు చేయాలి. అలాంటి ప్రాపర్టీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వానికి కలెక్టర్ తన నివేదిక సమర్పించాలని వక్ఫ్ సవరణ బిల్లులో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ నుంచి నివేదిక తీసుకున్న అనంతరం రికార్డులలో మార్పులు చేసుకోవాలని బోర్డుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయనుంది. వక్ఫ్ బిల్లును ప్రవేశ పెడుతూ.. మంత్రి కిరణ్ రిజిజు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ భవనం కూడా తమ ఆస్తేనని వక్ఫ్ బోర్డు అంటోందని.. ప్రధాని మోదీ ఈ వాదనను అడ్డుకున్నారని చెప్పారు. ఢిల్లీలోని 23 కీలక స్థలాలు వక్ఫ్ సొంతమయ్యేవని.. 123 విలువైన ప్రభుత్వ ఆస్తులు ఇప్పటికే ఆ బోర్డు పరిధిలో ఉన్నాయని అన్నారు. భారతీయ రైల్వే, రక్షణ శాఖ తర్వాత.. దేశంలో మూడో అత్యధిక ల్యాండ్ బ్యాంక్ వక్ఫ్ దగ్గర ఉందని తెలిపారు. రైల్వే, డిఫెన్స్ ల్యాండ్స్ భారతీయులు అందరి కోసమని.. కానీ వక్ఫ్ భూములు మాత్రం కొందరి కోసమేనని గుర్తు చేశారు కేంద్రమంత్రి కిరణ్ రిజిజు.వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం జరగదని.. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపదని చెప్పారు. మత విశ్వాసాల విషయంలో ఎలాంటి జోక్యం ఉండదని విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని కేంద్రమంత్రి రిజిజు అన్నారు. వక్ఫ్ పాలకవర్గాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, మహిళలకు ప్రాతినిధ్యం తీసుకొచ్చేలా కొత్త బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. 1995 నాటి వక్ఫ్ చట్టంలో సుమారు 40 సవరణలు చేశామన్నారు.గతేడాది ఆగస్టులోనే కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. విపక్షాల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవడంతో జాయింట్ పార్లమెంటరీ కమిటీ ? జేపీసీ కి బిల్లును పంపింది. కమిటీ కొన్ని ప్రతిపాదనలతో బిల్లును ఆమోదించింది. కొత్త వక్ఫ్ బిల్లును తాజాగా లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అక్కడ ఆమోదం పొందితే.. వెంటనే రాజ్యసభలో ఇంట్రడ్యూస్ చేయనున్నారు. ఎన్డీయేకు సంఖ్యాబలం ఉండటంతో.. వక్ఫ్ బిల్లుకు దాదాపుగా పార్లమెంట్ ఆమోదం లభించినట్టేనని చెబుతున్నారు.

**పార్లమెంట్ చరిత్రలో ఇదే తొలిసారి..**

వక్ఫ్ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన తర్వాత పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ.. దేశ పార్లమెంట్ చరిత్రలో ఇప్పటివరకు ఉభయ సభల సంయుక్త కమిటీలో వక్ఫ్ సవరణ బిల్లుపై జరిగినంగత చర్చ ఎన్నడూ జరగలేదు. జాయింట్ పార్లమెంట్ కమిటీ (ఉమ్మడి కమిటీ) సభ్యులందరికీ ఈ సందర్భంగా

నా కృతజ్ఞతలు, అభినందనలు తెలుపుకుంటున్నాను. ఇప్పటివరకు అన్ని మతాలు, సామాజిక వర్గాల వారు మొత్తం 284 ప్రతినిధులు తమ అభిప్రాయాలను, సూచనలను కమిటీకి సమర్పించారు. 25 రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రపాలిత ప్రాంతాల వక్ఫ్ బోర్డులు సైతం తమ అభిప్రాయాలను సమర్పించాయి" అన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. "...జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని ప్రతిపక్షం పట్టుబట్టింది. కానీ మాకు కాంగ్రెస్ లాంటి కమిటీ లేదు. మాకు ప్రజాస్వామ్య కమిటీ మాత్రమే ఉంది, అది మేధోమథనం చేసి నిర్ణయం తీసుకుంటుంది. 'కాంగ్రెస్ కే జమానే మే కమిటీ హోతీ థి జో తప్పా లగతీ థి'. మా కమిటీ చర్చల ఆధారంగా చర్చిస్తుంది, మార్పులు చేర్పులు చేస్తుంది. మార్పులను అంగీకరించకపోతే, ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ ప్రయోజనం ఏమిటి?" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.వక్ఫ్ బిల్లుపై విపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కేంద్రం మండిపడుతోంది. బీజేపీ హైకమాండ్ తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. లోక్‌సభకు విధిగా హాజరు కావాలని విప్‌లో పేర్కొన్నారు. ఈ బిల్లును ఎన్డీఏ పక్షాల నుంచి సంపూర్ణ మద్దతు లభించినట్టు కేంద్రం వెల్లడించింది. జేడీయూ , టీడీపీ సూచనలను బిల్లులో పొందుపర్చినట్టు కేంద్రం స్పష్టం చేసింది. కాంగ్రెస్ కూడా తమ ఎంపీలకు విప్ జారీ చేసింది. నేడు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశాలు జారీ చేశారు. బిల్లుపై మాట్లాడేందుకు ఎన్డీఏ కూటమికి 4 గంటల 40 నిముషాల సమయాన్ని కేటాయించారు. బీజేపీకి 4 గంటల సమయాన్ని కేటాయించారు.రాజ్యసభలో గురువారం వక్ఫ్ చట్ట సవరణ బిల్లును ప్రవేశపెడుతామని చెప్పారు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు. లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టడం, ఆమోదించడం ఒకే రోజు జరిగిపోతుందని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణ బిల్లుతో వక్ఫ్ ఆస్తులను లాక్కునే కుట్ర జరుగుతోందని ఆరోపించారు మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ . బిహార్ సీఎం నితీష్, ఏపీ సీఎం చంద్రబాబు బిల్లుపై తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇతర మతాలకు లేని నిబంధనలను ముస్లింలకు ఎందుకు తీసుకొస్తున్నారని ప్రశ్నించారు.